ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం ఆదివారం 19-5-2024 సంపుటి :1 సంచిక :260 పేజీలు : 4 వెల : 5-00



## పార్టీ ఎంపీపై దాడి జరిగితే కేజ్రీవాల్ స్పందించకపోవడమా?

ముఖ్యమంత్రి స్పందించకపోవడం షాక్‌కు గురిచేసింది

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

సీఎం ఇంట్లో ఎంపీలకు రక్షణ కరువు

మరీ సామాన్యుల పరిస్థితి ఊహించలేం: ప్రహ్లాద్ జోషి

వివరాలు 2లో

# అల్లర్లపై రంగంలోకి సిట్...

## త్వరలో కీలక నేతల అరెస్ట్‌లు..!







**అమరావతి:ఆంధ్రప్రగతి న్యూస్,**
ఏపీలో వైఎస్సార్సీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో దాడులు పెరిగిపోయాయి. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరిగిన రోజు దగ్గరి నుంచి వరుసగా ఘటనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రజలను, ప్రతిపక్షాలను వైసీపీ మూకలు భయపెడుతూ అరాచకాలు, అల్లర్లకు పాల్పడుతున్నాయి.మరోసారి అధికారంలోకి ఎలాగైనా రావాలని పెద్ద ఎత్తున కుట్రలకు పాల్పడుతున్నాయి. అయితే వైసీపీ మూకలు చేస్తున్న అల్లర్లు, అరాచకాలపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లి సోదరులు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు. పల్నాడుతో పాటు అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, తిరుపతిలో చెలరేగిన హింసపై ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

పల్నాడు జిల్లాలో అల్లర్లపై సిట్ ఆరా...

పల్నాడు జిల్లాలో పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన ఘటనలపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. ఈ మేరకు పల్నాడు జిల్లాలో ఈరోజు (శనివారం) సిట్ బృందం పర్యటిస్తోంది. అలాగే నరసరావుపేటలో పోలింగ్ రోజు జరిగిన అల్లర్లపై ఆరా తీస్తోంది. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులకు కారణమైన వారిపై సిట్ బృందం వివరాలు అడిగి తెలుసుకుంటుంది. టీడీపీ- వైసీపీ వర్గీయులు ఇచ్చిన ఫిర్యాదులపై సిట్ బృందం

- మిగతా 2లో పేజిలో



## సుచిత్ర పరిధిలో భూ వివాదం

మంత్రి మరో 15మంది మధ్య తగవు

భూమి తమదంటే తమదని వాదులాట

కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది

ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం

ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వివరాలు 2లో

## ఎపిలో వైకాపా ఓటమి ఖాయం

**టిడిపి గెలిస్తే అది వైసిపి వ్యతిరేక ఓటు ఫలితమే**

**దేశంలోనూ ఇండియా కూటమిదే అధికారం: రామకృష్ణ**



**రాజమండ్రి,మే18ఆంధ్రప్రగతి న్యూస్,:** ఏపీలో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో అందరికీ తెలిసిందే అని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ.. వ్యాఖ్యానించారు. తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారతాయని ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసంగా చెప్పుకొచ్చారు.. అయితే, టీడీపీకి అధికారం వస్తే అది బీజేపీతో పొత్తు వల్ల కాదు.. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓటుతోనే తెలుగుదేశం పార్టీకి అధికారం రావొచ్చని వ్యాఖ్యానించారు. మరోవైపు.. పోలీస్ అధికారుల బదిలీ, సస్పెన్షన్లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. పోలీస్ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్న ఆయన.. సిట్ విచారణ సమగ్రంగా జరగాలన్నారు.


## ఎపిలో రాక్షసరాజ్యం అంతం

**- భారీ పోలింగ్ ద్వారా ప్రజాతీర్పు**
**- టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్**



**తిరుమల,మే18ఆంధ్రప్రగతి న్యూస్,**
తిరుమల శ్రీవారి దయ వల్ల ఏపీలో రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం రానున్నదని అనకా పల్లి టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గ పాలన పోయి.. రాష్ట్రానికి మేలు జరిగే విధంగా ఏపీలో భారీగా పోలింగ్ జరిగిందన్నారు. చాలా కాలం తరువాత పోలీసులు వారు సక్రమంగా విధులు వారు నిర్వర్తించారన్నారు. కొంత మంది పోలీసుల్లో ఇంకా మార్పు రావాల్సి ఉందని సీఎం రమేష్ తెలిపారు. పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తే వైసీపీ వాళ్ళ గుండెల్లో రైలు పరిగెడుతాయని పేర్కొన్నారు. ఏపీలో పోలీసుల రాజ్యం పోయి ప్రజల రాజ్యం వచ్చిందన్నారు. కేడర్‌ని ఉత్సాహ పరచ్చేందుకే జగన్ ఐప్యాక్.. బ్లూ ప్యాక్ అంటూ మభ్యపెడుతున్నాడన్నారని సీఎం రమేష్ పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం



**రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివి**

**ఇక్కడి ప్రజలతో మాకు నిరంతర సంబంధాలు**

**ఓఠమి భయంతో తప్పకున్నారన్న విమర్శలకు కౌంటర్**

**మోడీ భయంతోనే వదోదర వదిలి పెట్టారా అని ఎదురు ప్రశ్న**

**మీడియ సమావేశంలో ప్రియాంక సూటిగా సమాధానాలు**

**న్యూఢిల్లీ,మే18ఆంధ్రప్రగతి న్యూస్,**
ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభపడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సంద ర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూ ఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు

- మిగతా 2లో పేజిలో

## రామమందిరం పేరుతో మోడీ రాజకీయం




2లో

- బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు
- రామాలయానికి పునాది పడ్డదే రాజీవ్ హయాంలో
- కాంగ్రెస్ అప్పడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది
- బిజెపి లాగా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే

మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
ఆదివారం 19-5 -2024

# అల్లర్లపై రంగంలోకి సిట్...

(మొదటి పేజీ తరువాయి)

ఆరా తీస్తుంది. ఆయా పోలీస్ స్టేషన్లలో నుంచి సిట్ బృందం విచారణ చేపడుతున్నట్లు సమాచారం.
దర్యాప్తులో వేగం..పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన దాడులపై సరైన చర్యలు తీసుకోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై ఈసీ బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. దీంతో పాటు మరికొంత మంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. హింసకు పాల్పడుతుంటే పోలీసులు ఎవరికి కొమ్ము కాశారని ఎన్నికల కమిషన్ ప్రశ్నించింది. దాడులకు ఇంకా ఎవరు సహకరించారనే దానిపై పూర్తి దర్యాప్తు చేయడానికి సీట్‌ను ఎన్నికల సంఘం నియమించింది.
ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. 13 మంది పోలీసులతో కూడిన అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ విచారణలో ఎంతటి వ్యక్తులు పాల్గొన్న దర్యాప్తునకు వెనకాడబోవద్దని సీట్‌కు ఎన్నికల కమిషన్ పూర్తి స్థాయిలో ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తులో సిట్ వేగం పెంచినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే దాడులకు స్వంచ్ఛదంగా, పరోక్షంగా సహకరించిన కొంతమంది నేతలపై ఈసీ కన్నెర్ర జేసింది. ఇందులో భాగంగానే కీలక నేతలపై ఈసీ, సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారు ఎంతటి వారయినా ఉపేక్షించేది లేదని వదలిపెట్టబోవద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు సిట్ కీలక వివరాలు అందజేస్తున్నట్లు తెలుస్తోంది.

**తొలిసారిగా సిట్ ఏర్పాటు**

కాగా.. ఈసీ ఆదేశాలతో ఐజీ వినీత్, బ్రిజ్‌లాల్ నేతృత్వంలో దర్యాప్తులో వేగం పెంచింది. సిట్ ఇస్తున్న నివేదికలతో ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు ప్రత్యేకంగా సిట్‌ను ఏర్పాటు చేయలేదు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు పెరిగిపోవడంతో సిట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది.కుంభకోణాలు,
కానీ తొలిసారిగా ఏపీలో అధికార వైసీపీకి పోలీసులు వత్తాసు పలకటంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సీట్ ఇచ్చే నివేదికపై కీలక నేతల్లో ఉత్కంఠత నెలకొంది. కాగా.. ఇప్పటికే కొంత మంది నేతలు పక్క రాష్ట్రాలకు పారిపోయినట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియడంతో ముందస్తుగా వారు ఏపీ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ఫ్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని.. వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు.

కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు.కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు.
రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తన తల్లి సోనియాగాంధీ దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ ఏడాది తొలినాళ్లలో ఆమె రాజ్యసభకు వెళ్లారని వివరించారు. తాను రాయ్‌బరేలీలో, రాహుల్ అమేఠీలో 15 రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే.. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయడంపైన కానీ.. పార్లమెంటేరియన్ కావడంపై కానీ ఆలోచన లేదన్నారు. కానీ పార్టీ తనకు ఏ పని చేయమంటే.

. ఆ పని చేసేందుకు తాను సిద్ధమని ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు భావిస్తే. అ క్రమంలో ఎన్నికల బరిలో దిగుతానని ప్రియాంక స్పష్టం చేశారు. మరోవైపు ప్రియాంక గాంధీ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైందని.. అందుకే ఆమె ఎన్నికల బరిలో దిగలేదంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు.

కాంగ్రెస్ పార్టీ ఏమి బీజేపీ చెప్పినట్లు నడుచుకోవడం లేదని.. బీజేపీ విమర్శలను ఖండించారు. ఇక అమేఠీని రాహుల్ గాంధీ వదిలి..
రాయ్ బరేలీని ఎంచుకోవడంపై బీజేపీ చేస్తున్న విమర్శలను ప్రియాంక తిప్పికొట్టారు. 2014లో ప్రధాని మోదీ గుజరాత్‌లోని వడోదరలో పోటీ చేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన వారణాసి నుంచే ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. అంటే మోదీ వడోదరను భయంతో వదిలివేశారా?అని ప్రియాంక ప్రశ్నించారు.

## పార్టీ ఎంపీపై దాడి జరిగితే కేజ్రీవాల్ స్పందించకపోవడమా?

న్యూఢిల్లీ,మే18 కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతీమాలీవాల్ పై దాడి ఘటన విషయమై ఆమె స్పందించారు. ఈ విషయమై కేజ్రీవాల్ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కేజ్రీవాల్ నివాసంలో పార్టీ ఎంపీపై దాడి జరిగితే వెంటనే స్పందించాల్సిన ముఖ్యమంత్రి ఇంతవరకు స్పందించకపోవడం తనను షాక్ కు గురిచేస్తోందని ఆమె అన్నారు. మహిళా కమిషన్ కు చైర్ పర్సన్ గా పనిచేసిన ఆమెకు అలాంటి పరిస్థితి ఎదురవడం దారణమన్నారు. ఆ ఘటనపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అయితే, యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నట్లు తనకు తెలిసిందని ఆమె పేర్కొన్నారు.
అదేవిధంగా సదరు ఎంపీ ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే ఆమెపై ఒత్తడి ఉందని తనకు అనిపిస్తున్నదని ఆమె అన్నారు. అదేవి ధంగా ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి కూడా స్పందించారు.ఖ

# రామమందిరం పేరుతో మోడీ రాజకీయం

హైదరాబాద్,మే18 ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసా ను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్ లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్ రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.1989లో శిలన్యాస్ చేశారు.. అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ. గుడి శంకుస్థాపనకి అనుమతి ఇచ్చింది రాజీవ్ గాంధీ. 1989లో రాజీవ్ గాంధీ అధికారం లోకి వస్తే అప్పుడే రామాలయం పూర్తి అయ్యేదని అన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు.

అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచా దన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైం ్న్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నార. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు.ఆదర్శ దేవుడిగా.. పాలనలో ప్రజాభిప్రాయాన్ని విలువని ఇచ్చింది శ్రీరాముడు. దూరదర్శన్‌లో ఎవరి ఆలోచన విధానానికి అనుగుణంగా టెలికాస్ట్ అయ్యాయి? హిందువుల
మనోభావాలు గౌరవించేది గాంధీ కుటుంబం. సెక్యులరిజం అంటే అందరి భావలను గౌరవించడమే‘ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# రుణమాఫీ కోసం కాంగ్రెస్ చేసేది ఇదే..



వరంగల్: తెలంగాణలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు.శనివారం వరంగల్లో పర్యటించారు.కేజీ టూ పీజీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమికి 400సీట్లు వచ్చే వాతావరణం ఉందని ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆరూరి రమేష్ ఎంపీగా గెలవబోతున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా బీజేపీ బలపడాల్సిన అవసరం ఉందన్నారు. హమీలు నెరవేర్చలేని ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం ఉందని విమర్శించారు.బ్యాంకుల నుంచి అప్పులు తీసుకోని రుణ మాఫీకి కాంగ్రెస్ ప్లాన్ చేస్తుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణను కాంగ్రెస్-బీఆర్ఎస్ దగా చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఆగమ్యగోచరంగా మారే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణను రక్షించుకునే బాధ్యత బీజేపీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి అండగా ఉండాలని కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ విమానం అత్యవసర ల్యాండింగ్

చెన్నై,మే 18: ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన వరుస విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దాంతో ఆ యా విమానాలు అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం తిరువనంతపురం నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగళూరు బయలుదేరింది. ఆ కొద్ది సేపటికి విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది.దాంతో ఆ విమానాన్ని దారి మళ్లించి తమిళనాడులోని తిరుచునాపల్లి ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో ఈ విమానంలో 137 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బెంగళూరు నుంచి మరో విమానం వస్తుందని.. ఆ విమానంలో ఈ ప్రయాణికులందరికి ఎక్కించి గమ్య స్థానానికి పంపుతామని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం


మేడ్చల్,మే18 మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మే 23 వరకు తెలంగాణ, ఏపీలో అతి భారీ వర్షాలు..!



హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. రేపటికి బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

## ఎన్నికల వేళ తనిఖీలు.. రూ. 8,889 కోట్లు సీజ్




న్యూఢిల్లీ, మే 18: సార్వత్రిక ఎన్నికల వేళ నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు, డ్రగ్స్, మ ద్యంతోపాటు ఉచిత పంపిణీ వస్తువులను స్వాధీనం చేసుకు న్నట్లు ఎన్నికల సంఘం వెల్లడిం చింది.వీటి మొత్తం విలువ రూ.8,889 కోట్లు ఉంటుందని తెలిపింది. అయితే అందులో సింహ భాగం డ్రగ్స్‌దేనని స్పష్టం చేసింది. అంటే రూ.3,959 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడిందని వివరి ంచింది.దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే నాలుగు దశల పోలింగ్ పూర్తైంది. మే 20వ తేదీ అయిదో దశ పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తనిఖీల్లో పట్టుబడిన సంపద వివరాలను ప్రకటించింది. మరోవైపు మే 26, జూన్ 1వ తేదీన ఆరు, ఏడు దశల్లో పోలింగ్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరగనుంది.ఆ సమయంలో సైతం ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మరింత నగదు, మద్యం, డ్రగ్స్ రవాణా అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడు దశల్లో పోలింగ్ ప్రహసనం పూర్తి అయ్యే నాటికి.. తనిఖీల్లో పట్టుబడే సంపద మరింత పెరగవచ్చునని అభిప్రాయం సర్వత్ర వ్యక్తమవుతుంది.

# అనుమతి ఇవ్వని ఈసీ..

**రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా**



కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నిరాశ ఎదురయ్యింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది.శనివారం మధ్యాహ్నం కేబినేట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఇవాళ సాయంత్రం జరగాల్సిన కేబినెట్ భేటీ నిలిచిపోయింది.ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినేట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినేట్ భేటీ జరగలేదు. సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినెట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు.

## డయేరియా కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 18: అతిసార వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ మెడికల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిపిఓ మంజులవాణి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్ లతో కలిసి డయేరియా వ్యాధి నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో డయేరియా వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీరు కలుషితం కావడం, త్రాగునీటిని క్లోరినేట్ చేయకపోవడం, పారిశుద్ధ్య లోపం తదితర లోపాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్తులు క్లోరినేషన్ చేసిన సురక్షితమైన, కాచి చల్లార్చిన నీటిని తాగేలా సలహాలివ్వాలని సూచించారు. పరిసరాల, వ్యక్తిగత శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రతివారం మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు క్లోరినతే చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్ల లీకేజీల మరమ్మతులు, ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా వుంచేందుకు చర్యలు తీసుకోవాలని. వారు ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు గ్రామాల్లో పైపు లైన్లు పగలడం, ట్యాంకుల్లో కలుషిత నీరు చేరడం వల్ల డయేరియా లాంటి సమస్యలు ఎక్కువవుతాయన్నారు. వీటిని నిత్యం పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.

## వాన పడింది.. వజ్రాల వేట మొదలైంది



ఆంధ్ర ప్రగతి తుగ్గలి మే 18 : కర్నూలు జిల్లా తుగ్గలిలో తొలకరి జల్లులు కురవడంతో ఇక్కడి ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవు తున్నారు. జొన్నగిరికి వెళ్లి వజ్రాల అన్వేషణను ప్రారంభిం చారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు వజ్రాల వేట సాగుతోంది. ఒక్క వజ్రం దొరికితే తమ తలరాత మారిపోతుం దన్న ఆశతో వజ్రాలు వెదుకుతున్నారు. గతేడాది కోట్ల విలువ చేసే వజ్రాలు దొరకడంతో ఈఏడాది వజ్రాల కోసం జనం తరలి వచ్చారు.

## పల్నాడు జిల్లా కలెక్టర్ గా శ్రీకేశ్ లాట్కర్



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 18:పల్నాడు జిల్లా కలెక్టర్ గా శ్రీకేశ్ లాట్కర్ నియమి తులయ్యారు. ఈయన 2011 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వ్యక్తి. ఈయన గతంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ సంస్థకు, అగ్రికల్చర్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులుగా, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో కలెక్టర్ గా కూడా పని చేశారు. ప్రస్తుతం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పని చేస్తుండగా.. బదిలీపై పల్నాడుకు కలెక్టర్ గా రానున్నారు.

### తిరుపతి జిల్లా ఎస్పిగా హర్షవర్ధన్ రాజును నియమించిన ఈసి



ఆంధ్ర ప్రగతి తిరుపతి మే 18: తిరుపతి జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నియమితు లయ్యారు. గతంలో విజయవాడ డిసిపిగా పని చేశారు. తర్వాత అన్నమయ్య జిల్లా ఎస్పీగా పని చేశారు. అనంతరం సిఐడి ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం బీహార్ ఎన్నికల అబ్జర్వర్ గా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. సమర్థవంతమైన ఎస్పీగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించి తిరుపతి జిల్లాకు హర్షవర్ధన్ రాజును నియమించింది.

## గోవిందుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఈవో



కాపు. ఆంధ్ర ప్రగతి మహానంది మే 18: గోవిందుడు అందరివాడని మహానంది దేవస్థానం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది దేవస్థానంలో ఏజెన్సీ ఉద్యోగిగా పని చేస్తూ గత నాలుగు రోజుల క్రితం దేవస్థానం ఆవరణలో ఉన్న చెట్టు పై నుండి కిందపడి మరణించిన గోవిందు కుటుంబాన్ని ఈవో తో పాటు సిబ్బంది గాజులపల్లెలో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి 53,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గోవిందు మహానంది దేవస్థానంలో ఏజెన్సీ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఆలయానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మధు ,వెంకటేశ్వర్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## నంద్యాలలో ఎద్దుల కాటన్ వ్యాపార సంస్థ ప్రారంభం

- 31 కంపినీల వస్త్రాలు లభ్యం.
- మల్టీ బ్రాండ్ ఫ్యామిలీ స్టోర్ ను సందర్శించండి.
- లోకల్ యువతకె ఉద్యోగ అవకాశాలు. నిరుద్యోగ యువత ఉపాధి మా లక్ష్యం.








ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 18: నంద్యాల జిల్లా కావడంతో మరో కార్పొరేట్ వారాల దుకాణం ప్రారంభం అయింది. కుటుంబసభ్యులు సమయం వృదా కాకుండా రాజీ పడకుండా అన్ని కంపినీల బ్రాండ్స్ వస్త్రాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. దుకాణంలోకి వచ్చినవారు తమకు నచ్చిన బ్రాండెడ్ వస్త్రాలు 31 కంపినీలకు చెందిన వాటిని ఏర్పాటుచేసి కళ్ళు మిరమిట్లు గొలిపేట్లుగా ఆకర్షణీయమైన ఇన్నర్ వేర్ వస్త్రాల దుకాణాన్ని నంద్యాలలో ఎద్దుల వ్యాపార సంస్థను ప్రారంభించారు. కర్నూల్ కు చెందిన ఎద్దుల సత్యా రెడ్డి,ఎద్దుల సూర్య రెడ్డి,ఎద్దుల మహేశ్వర రెడ్డి లు అన్నదమ్ములు ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో వస్త్ర వ్యాపారంలో అడుగుపెట్టారు. నంద్యాల లోని భీమాస్ హోటల్ సమీపంలో శనివారం ఉదయం కర్నూల్ కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోదుమూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆది మూలపు సతీష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సిమెంట్, రియల్ ఎస్టేట్,ఇం జనీరింగ్ తదితర రంగాల్లో ఉంటూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి ఎద్దుల సోదరులు చేస్తున్న కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. నంద్యాల బ్రాంచులతో పాటు మున్ముందు ఏర్పాటు చేసే అన్ని దుకాణాలు ప్రజల మన్న నలు పొందాలని ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఎద్దుల కాటన్ వ్యాపార సంస్థ అధినేత ఎద్దుల మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ కర్నూల్ లో వివిధ వ్యాపారాలు చేస్తూ ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. కర్నూల్ లో మొదటి బ్రాంచి నేడు నంద్యాలలో రెండవ బ్రాంచి ఏర్పాటు చేశామని అన్నారు. మా దుకా ణం ప్రత్యేకతలు దుకాణంలో అడుగుపెట్టిన వారు రాజీ పడకుండా 31 కంపినీల ఇన్నర్ వేర్ వస్త్రాలు అందుబాటులో వుంటాయని అన్నారు .ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో భవిష్యత్తులో 40 దుకాణాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. చిన్న పిల్లలు అయిన పాప,బాబుకు,టీనేజ్ అమ్మాయి, అబ్బాయి లకు, యువతీ, యువకుల కు,వయసులో పెద్దవారు అయినా అమ్మా,నాన్న లకు,అవ్వా, తాతలకు ఇన్నర్ వేర్,లీజర్ వేర్,లుంగీలు హాండ్లూమ్స్ వస్త్రాలు తక్కువధరకు లభిస్తాయని అన్నారు. మల్టీ బ్రాండ్ ఫ్యామిలీ స్టోర్ లా అన్ని వర్గాలు ఆకట్టుకునే విధంగా వస్త్రాలు లభిస్తాయని అన్నారు. లోకల్ వారికే ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం మా సంస్థల్లో 172 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. నంద్యాలలో త్వరలో మగవారికి సంబంధించి వస్త్ర దుకాణం ఏర్పాటు చేస్తామని అన్నారు. నంది కొట్కూరు, ఆత్మకూరు,పత్తికొండ ఆదోని,గద్వాల్ లో త్వరలో మా బ్రాంచి ఏర్పాటుచేస్తామని పేర్కొన్నార ు.

ఉన్నత చదువులు చదివిన మేము నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో వస్త్ర వ్యాపారంలో అడుగుపెట్టా మని మా ముగ్గురి ఆశయం దాదాపు 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఈవియంల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద 24ఐ7 గంటల నిరంతర నిఘా.

### -భద్రతా చర్యలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మరియు ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 18: పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్జీయం, శాంతిరామ్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు, సాయుధ బలగాలు 24%ౘ%7 గంటల నిరంతరంగా నిఘా కెమెరాలతో పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు భద్రతా సిబ్బందిని ఆదేశించారు. శనివారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను భద్రపరచిన ఆర్జీయం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసేవరకు ఆర్జీయం, శాంతిరాం ఇంజరింగ్, ఫార్మసీ కళాశాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పడి నా, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహ రించినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ కూడా 4 గురు అంతకు మించి గుంపులు, గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల టౌన్ డిఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఎస్బి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప,ఎస్ఐ అశోక్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 18: ఈ సమస్త చరాచర జగత్తును సృష్టించి, లయము చేయు విశ్వ నియమ ప్రవర్తకుడు పరమాత్మ అని, ఆయనను తెలుసుకుని జీవించుటయే మానవ జీవిత పరమార్థమని ప్రముఖ వ్యాఖ్యాత, సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం, బిల్లలాపురం గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగు తున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృ తిక కార్యక్ర మాలు అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీ తలపై డాక్టర్ దివి హయగ్రీవా చార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తుల ను ఎంత ొగానో అలరించాయి. ముగింపు సంద ొర్భంగా గోపూజ మరియు కుంకు మార్చన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో తిరుమల తిరుపతి దేవస్థాన ములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఇమ్మడి అనిల్ కుమార్, గ్రామ పెద్దలు భూమా రామకృష్ణా రెడ్డి, చింతా తిరుమలేశ్, ఇమ్మడి నాగ కృష్ణమ్మ, డాక్టర్ అపర్ణ, చిలకల నాగ లక్ష్మమ్మ, ఆంజనేయులు, ఇమ్మడి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ప్రజలు కన్నా నాయకత్వాన్ని కోరుకున్నారు

### -టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్.



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 18: అంబటి రాంబాబు ఎన్నికల్లో అలజడులు సృష్టించినా దాడులు దౌర్జన్యాలతో విధ్వంసాలు సృష్టించి అమాయకుల రక్తం చిందించినా అదరకుండా బెదరకుండా బారులు తీరి మరీ కన్నా లక్ష్మీ నారాయణ నాయకత్వాన్ని విశ్వసించి ఓటువేశారని. సత్తెనపల్లిలోనే కాదు రాష్ట్రంలో జగన్ పార్టీ దాడులకు ఓటర్లు భయపడకుండా భారీ స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం వైసిపికి చెంపపెట్టు అని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ వైసిపి ఓడించిన ప్రజలు ఎందుకు సంతోషంగా ఉండాలని అక్కసుతో బాంబులతో అమాయకుల ప్రాణాలు బలిగొని ప్రజల్లో సంతోషం లేకుండా చేయాలనేది జగన్ మోహన్ రెడ్డి పన్నాగమని రాష్ట్రంలో రక్తం ఏరులై పారుతుంటే చంద్రబాబు కన్నా లక్ష్మీ నారాయణ ఆవేదన చెందుతున్నారని జగన్ మాత్రం తానే ముఖ్యమంత్రి అంటూ వినోదయాత్రలు చేస్తున్నారని. వైసిపి పార్టీ అధ్యక్షుడిగా జగన్ మోహన్ రెడ్డికి తెలియకుండానే ఇవన్నీ జరుగుతున్నాయా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సత్తెనపల్లిలో పెట్రో బాంబులు దొరకడం అంబటి రాంబాబు ఏ స్థాయిలో విధ్వంసాలకు సిద్ధమయ్యారో నిదర్శనమని సత్తెనపల్లిలో జరిగిన ఘర్షణలకు మరియు పెట్రో బాంబులకు అంబటి రాంబాబుని అదుపులోకి తీసుకుని సిట్ విచారణ చేపట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిట్ అనగానే పిన్నెల్లి సోదరులు పారిపోయినట్లు ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే సిబిఐ సిఐడి అనగానే ఎంతమంది వైసిపి నేతలు పారిపోతారో చూడాలి అని ఎద్దేవా చేశారు. సత్తెనపల్లిలో కన్నా గెలుపు ఖాయమని రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ దురాశ వైసిపి నేతల దుర్మార్గాలే వారి ఓటమికి కారణమని రాష్ట్రంలో వైసిపి పార్టీ ఉండదని కొర్రపాటి తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ


హైదరాబాద్,మే18 అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు,. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిఒ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఃూష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల పక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్ల య్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని ధైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడుగడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల పక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది.



ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు.

ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల పక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మా త్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ



ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ మే 18: హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. దీనికి సంబంధించిన కీలక ప్రకటన ప్రసాదం పంపిణీదారు బత్తిన ఫ్యామిలీ చేసింది. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె రోజు ఇచ్చే చేప ప్రసాదం ఇచ్చేందుకు ఈ ఏడాది కూడా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 8న ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ ప్రసాదం తింటే ఆస్తమా తగ్గుతుందని వేల మంది ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఈ ప్రసాదం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ఎదురు చూసే వాళ్ల సంఖ్య వేలల్లో ఉంటుంది. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ చేప ప్రసాదం బత్తిని కుటుంబం పంపిణీ చేయనుంది. దీని కోసం ఇప్పటికే ప్రభుత్వ అనుమతి కూడా తీసుకున్నట్టు సమాచారం.ఆరోజు చేప ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్టు బత్తిన అనురీత్‌గౌడ్, గౌరీ శంకర్ గౌడ్‌లు వెల్లడించారు. చేప ప్రసాదం పంపిణీలో భాగంగా పంపిణీకి ముందు రోజుల ప్రత్యేక పూజలు చేస్తారు. ఏటా చేసినట్టుగానే ఈసారి కూడా సత్యనారాయణ స్వామి వ్రతం, తర్వాత భావి పూజచేసిన తర్వాత ప్రసాదం తయారీ ప్రక్రియ పూర్తి చేస్తారు. తర్వాత రోజు జూన్ 8 నుంచి పంపిణీ ప్రారంభిస్తారు. దీని కోసం వేలల్లో జనం తరలి వస్తారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నారు.

## రాష్ట్రంలో రక్తపాతానికి కారకులైన జగన్ రెడ్డి ఆయన ఆయన అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలి.


**–టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య.**



ఆంధ్ర ప్రగతి అమరావతి మే 18:
ఓటమి భయంతో రాష్ట్రంలో రక్తపాతం సృష్టించి గెలవాలని చూసిన జగన్ రెడ్డి ఆయన తాబేదారుల కుట్రల నిజాలను సిట్ తో బయటకు తీసి వెంటనే వారిని అరెస్ట్ చేసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి తీరు దొంగే దొంగా దొంగా అనట్లు గా వ్యవహరిస్తున్నాడు. ఓటమిని జీర్ణించుకోలేక రాష్ట్రంలో రక్త చరిత్రను సృష్టించి ఎలక్షన్ కమిషన్ పై మళ్లీ బురద చల్లేందుకు యత్నిస్తున్నాడు. ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్ లో జగన్ రెడ్డి ప్లాన్ ‘బి’తో అరాచకం సృష్టించాడు. రాష్ట్రం పంపిన ప్రతిపాదనల నుండే అధికారులను ఎలక్షన్ కమిషన్ నియమించింది. ఆ అధికారులు సరిగ్గా పనిచేయడంలేదని వారిపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరింది డీజీపీనే.గతంలో 2019న ఒకే రోజు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, ఇంటిలిజెన్స్ డీజీతో పాటు పలువురు ఎస్పీలను తొలగిస్తే ఎలక్షన్ కమిషన్ చర్యలు భేష్ అని జగన్ రెడ్డి మెచ్చుకున్నది నిజం కాదా? నాడు ముగ్గురు కమ్మ కులం అధికారులు ఉంటే 33 మందిని నియమించుకున్నారని జగన్ రెడ్డి గగ్గోలు పెట్టాడు. నేడు అసమర్థ ఆఫీసర్లను తొలగిస్తే ఎన్నికల కమిషనపై జగన్ రెడ్డి దాడి చేస్తున్నాడు. ఎలక్షన్ కమిషన్‌మాచర్లలో నరమేధానికి కారకులైన ఎమ్మెల్యే రామకృష్ణ ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలి. అరాచకం సృష్టించి హౌస్ అరెస్ట్ అయిన మాచర్ల ఎమ్మెల్యే అతని సోదరుడు తాడేపల్లి ప్యాలెస్ కు వచ్చి జగన్ రెడ్డి సూచనలతో రాష్ట్రం విడిచి పారిపోయారు. ని వెంటనే అరెస్ట్ చేయాలి. తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి సృష్టించిన అరాచకం, విధ్వంసానికి అతన్ని వెంటనే అరెస్ట్ చేయాలి. రాజంపేట డీఎస్పీ చైతన్య కు తాడిపత్రిలో పని ఏంటి... జేసీ ప్రభాకర్ రెడ్డి ఇళ్లు ద్వంసం చేసి దివ్యాండిపై దాడి చేయడం చాలా బాధాకరం... అతన్ని వెంటనే అరెస్ట్ చేయాలి.అధికారాన్ని వదులకోవడం ఇష్టం లేక జగన్ రెడ్డి రక్త చరిత్రకు తెరలేపాడు. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, అడిషనల్ డీజీపీ సీతారామాంజనేయులు, ఐజీ కొల్లి రఘురామిరెడ్డి పన్నిన కుట్రను సిట్ దర్యాప్తులో వెలికితీసీ హింసకు కారకులైన వైసీపీనేతలను జైలుకు పంపాలి . జగన్ రెడ్డి నేర చరిత్రపై బ్రిటన్ లోని ఓ యూనివర్సిటీలో చర్చకు వచ్చిందంటే జగన్ రెడ్డి ఎంత అవినీతి పరుడో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారు. గెలపు కూటమిదే. ప్రజలు అరాచక పాలనను తరమికొట్టేందుకే పోటెత్తి వచ్చి ఓట్లు వేశారు.

## ఇంటినుంచి ఓటేసిన మన్మోహన్ సింగ్, ఆడ్వాణీ





దిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే వెసులుబాటు ను ఎన్నికల సంఘం (ఈసీ) అందుబాటులోకి తెచ్చింది.తాజాగా మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ, కేంద్ర మాజీమంత్రి మురళీ మనోహర్ జోషి ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకు న్నారు. ఈ రాజకీయ కురువృద్ధులు ఇంటినుంచి ఓటు హక్కు వినియోగించు కున్నారని దిల్లీ ఎన్నికల సంఘం వెల్లడించిం ది.దిల్లీలో గురు వారం నుంచి ఈ వెసులుబాటు అందుబాటులోకి రాగా.. మే 24 వరకు దానిని ఉపయో గించుకోవచ్చు. దీనికింద శుక్రవారం దేశ రాజధానిలోని ఏడు నియోజకవర్గాల నుంచి 1409 మంది ఓటేశారు. వెస్ట్ దిల్లీ నుంచి అధికంగా 348 మంది ఓటు వేశారు. రెండు రోజుల వ్యవధిలో 2,956 మంది ఈ సదుపా యాన్ని ఉపయోగించుకున్నారని ఎన్నికల సంఘం సీఈఓ వెల్లడించారు. “మన్మోహన్ సింగ్, మురళీ మనోహర్ జోషి దిల్లీ నియో జకవర్గం నుంచి మే 17న పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు” అని తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా 85ఏళ్లు పైబడినవారు, 40శాతాని కిపైగా అంగవైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటు వేయవచ్చు. పోలింగ్ సిబ్బంది ఓటరు ఇంటి వద్దకే వచ్చి ఓటు వేయించు కుంటారు. నిబంధనలకు అనుగుణంగా ఓ కంపార్టుమెంట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ను తెస్తారు. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న ఓటర్లు దేశంలో 88.4 లక్షల మంది ఉన్నారని ఈసీ గణాంకాలు వెల్లడించింది.

85 ఏళ్ల వయసు పైబడినవారు 82 లక్షల మంది ఉన్నారని పేర్కొంది. వందేళ్లకుపైబడిన వారు 2.18 లక్షల మంది ఉన్నారని స్పష్టంచేసింది. వీరంతా కలిసి మొత్తం 1.73 కోట్ల మంది ఉన్నారని, వారం దరికీ ఇంటినుంచి ఓటు అవకాశం కల్పిం చనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు.


## అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

### సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

హైదరాబాద్/విజయవాడ,మే18తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావ రణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతు న్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావం ణం ఉంటుంది.
ఃూయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

### వనస్థలిపురం వద్ద భారీగా వరదనీరు





హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, నిజాంపేట్, ప్రగతినగర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.హైదరాబాద్‌లో గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది.

చెరువును తలపించిన జాతీయ రహదారి..

వనస్థలిపురం చింతలకుంట వద్ద జాతీయరహదారిపై భారీగా వరదనీరు చేరడంతో చెరువును తలపించింది. దీంతో పనామా- ఎల్బీనగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.